ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 191 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 22 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# కేసీఆర్ సహా 40 మంది బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయినర్లు




**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారం కోసం భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్ పార్టీ తరపున మొత్తం 40 మంది స్టార్ క్యాంపెయినర్లకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమోదం తెలిపింది. ఆ పార్టీ జనరల్ సెక్రెటరీ సోమ భరత్ కుమార్ ఇచ్చిన ప్రతిపాదన మేరకు.. వారికి వాహనాల అనుమతికి పాస్‌లను మంజూరు చేశారు. ఈ ఎన్నికల ప్రచారం అక్టోబర్ 18 నుంచి నవంబర్ 9 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనున్నది. బీఆర్ఎస్ స్టార్ క్యాంపెయిన్ల జాబితాలో ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఈ జాబితాలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరు సైతం ఉన్నది. అలాగే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీ శ్రీనివాస్ యాదవ్, వీ ప్రశాంత్ రెడ్డి, జీ జగదీశ్ రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, ఎస్ నిరంజన్ రెడ్డి ఉన్నారు. మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, వీ శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్ సైతం స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఉన్నారు. మాజీ డిప్యూటీ స్పీకర్లు టీ పద్మారావు గౌడ్, పద్మా దేవేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఎం కృష్ణ రావు, కేపీ వివేకానంద గౌడ్, డీ సుధీర్ రెడ్డి, డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కాలేరు వెంకటేశం, పాడి కౌశిక్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, అనిల్ జాదవ్, బండారు లక్ష్మా రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, చింతా ప్రభాకర్ సైతం స్టార్ క్యాంపెయినర్లుగా ఉన్నారు. ఎమ్మెల్సీల్లో దాసోజు శ్రవణ్, ముఠా గోపాల్, శంబీపూర్ రాజు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, టాటా మధుసూధన్, ఎల్ రమణా, తక్కెలపల్లి రవీందర్ రావు ఉన్నారు. ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, మాజీ ఎమ్మెల్యేలు విష్ణు వర్ధన్ రెడ్డి, షకీల్ అమీర్ మొహమ్మద్, మాజీ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, షేక్ అబ్దుల్లా సోహైల్ పేర్లు సైతం ఉన్నాయి.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో
# కలవాల్సిందే

- పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా
- విధి నిర్వహణలోఎందరో పోలీసుల ప్రాణార్పణం
- అమరులను సంస్మరించుకోవడం మన విధి
- అమరుల కుటుంబానికి అన్ని విధాలుగా అండ
- నిజామాబాద్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి పరిహారం
- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే
- ఈగిల్ టీమ్‌తో డ్రగ్స్ ముఠా అరికడుతున్నాం
- సైబర్ నేరాలపై పోలీసుల కృషి ప్రశంసనీయం
- పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రేవంత్ నివాళి





**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం)**

పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ గోషామహాల్‌లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయి న పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానిం చారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించు కుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా 'అమరులు వారు' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించి.. తొలి ప్రతిని డీజీపీ

..మిగతా 2లో



## దానం నాగేందర్ ఎలా
# స్టార్ క్యాంపెయినర్?

### ప్రభుత్వ వైద్యానికి సుస్తీ
### ఖైరతాబాద్ బస్తీ దవాఖానలను పరిశీలించిన కెటిఆర్
### గెలిచిన వారు ఏ పార్టీలో ఉన్నారో ?

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం)**

పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేక పోతున్నారని.. వాళ్ళకి సిగ్గనిపించడం లేదా అని ప్రశ్నించారు. స్పీకర్ దగ్గర తాము పార్టీ మారలేదని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. దానం నాగేందర్ పేరు కాంగ్రెస్ పార్టీ క్యాంపెయినర్ల లిస్టులో ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. దానం నాగేందర్ ఏ పార్టీలో గెలిచారు, ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నాడని నిలదీశారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీలో గెలిచిన వాళ్లను తీసుకుని, వాళ్ల పార్టీ క్యాంపెయినర్ల జాబితాలో పెట్టారని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్‌ను గాలికొదిలేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బస్తీ దవాఖానలు ప్రభుత్వం పట్టించుకోవడం

..మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వంలో బస్తీదవాఖానకు సుస్తీ
## ఆగిపోయిన ఆరోగ్యశ్రీ సేవలు


విలేకరులతో మాట్లాడుతున్న హరీష్ రావు

### కేసీఆర్ కిట్లు బంద్ చేసి తన తిత్తి నింపుకుంటున్న రేవంత్
### నిరుపేద ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ సర్కార్.

శేరిలింగంపల్లి,అక్టోబర్ 21,(ప్రభాత ఉదయం) గడచిన 23 నెలల నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వలో బస్తీ దవాఖానలకు సుత్తీ చేసిందని ఆరోగ్యశ్రీ సేవలు అటకిక్కాయని కేసీఆర్ కిట్లు బంద్ చేసి రేవత్ తన కిట్టు నింపుకుంటున్నాడని ఘటుగా విమర్శించారు. శేరిలింగంపల్లి విలేజ్ లోని బస్తీ దవాఖానాను మాజీ మంత్రి హరీష్ రావు పరిశీలించారు. ఈసందర్భంగా హరీష్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన బస్తీ దవాఖానలు రేవంత్ సర్కార్ పట్టించుకోకపోవడంతో పేదల ఆరోగ్యం గాలిలో దీపం మారిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నగరంలో 4500 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసిందని, ప్రతి దవాఖాన లో ఉచితగా 134 పరీక్షలు చేసేదని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక రోగులకు సరైన పరీక్షలు లేవని మందుల పంపిణీలేక బస్తీ దవాఖానలకు సుస్తీ చేసిందన్నారు. గత ఆరు నెలలుగా బస్తీ దవాఖానలో పని చేస్తున్న ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంలేదని వాపోయారు. రేవంత్ రెడ్డి ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్తున్నారని విమర్శించారు. తెలంగాణలో నిర్వహిస్తున్న బస్తి దవఖానలు 15వ ఆర్థిక

..మిగతా 2లో



## తెలంగాణలో 5 రోజులు
# వర్షాలు
### బంగాళా ఖాతంలో అల్పపీడనం

**హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో రాగల ఐదురోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. నైరుతి బంగాళా ఖాతం ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ఉదయం అల్పపీడనంగా మారిందని పేర్కొంది. పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ బుధవారం మధ్యాహ్నం నాటికి ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలకు ఆనుకొని ఉన్న నైరుతి, పశ్చిమ వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే ఛాన్స్ ఉందని చెప్పింది.

## ఆపరేషన్ సిందూర్‌కు
# రాముడే స్ఫూర్తి
### ప్రజలకు మోదీ లేఖ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం)**

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఓ లేఖ రాశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. ఆపరేషన్ సిందూర్‌కు శ్రీరాముడే స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్ భారత ధర్మాన్ని కాపాడటంతో పాటు.. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుందన్నారు. 'అయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత ఇది రెండో దీపావళి. ధర్మాన్ని కాపాడాలని శ్రీరాముడు మనకు బోధించాడు. అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాడు. కొన్ని నెలల క్రితం మనం చేపట్టిన ఆపరేషన్ సిందూరే దీనికి ఉదాహరణ. మనం భారత

..మిగతా 2లో

# మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాల్సిందే

మొదటి పేజీ తరువాయి...

శివధర్‌కు అందించారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇటీవల చనిపోయిన ప్రమోద్ కుటుంబానికి అన్ని విధాలుగా సాయం చేస్తాం. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇంటిస్థలం కేటాయిస్తున్నాం. పలు విభాగాల్లో మన పోలీసులు దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. డ్రగ్స్ మహమ్మారిపై పోరాడేందుకు ఈగల్ పేరుతో బృందాలను నియమించాం. ఇటీవల అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని మిగతా మావోయిస్టులనూ కోరుతున్నానని సీఎం తెలిపారు. ఈ సంవత్సరం



దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్‌లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. తీవ్రవాదం, ఉగ్రవాదం, సంఘ విద్రోహ కార్యకలాపాలు, మతతత్వ ఆందోళనలు, వైట్ కాలర్ నేరాలు, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, కల్తీ ఆహారాలు, గుట్కాలు, మట్కాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలు రాష్ట్రంలో పెరగనివ్వకుండా అహర్నిశలు శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు. నేరం చేసి తప్పించుకోలేమన్న పరిస్థితిని సృష్టించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచిన తెలంగాణ పోలీస్ శాఖను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. తెలంగాణలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ప్రత్యేకంగా



ఏర్పాటు చేసిన 'ఈగల్' వింగ్ సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుంది. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. డ్రగ్స్ దందా వెనక ఎంతటి వారున్నా వదిలిపెట్టొద్దు అనే ఆదేశాలను జారీ చేశాం. ఒకప్పటితో పోలిస్తే నేరాల స్వభావం మారుతోంది.

సైబర్ నేరాలు, డిజిటల్ మోసాలు, మార్ఫింగ్ కంటెంట్, డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి కొత్త తరహా నేరాలు పోలీసులకు సవాలుగా మారుతున్నాయి.మానవ నేరాలను మించి సైబర్ క్రైమ్ వార్తలు పత్రికల్లో ఎక్కువ కనిపిస్తున్నాయి.టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.. సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు డీజీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో 'సైబర్ సెక్యూరిటీ బ్యూరో'ను ఏర్పాటు చేశాం.ఈ విభాగం అత్యంత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ దేశంలో ది బెస్ట్ గా నిలిచింది.సైబర్ నేరగాళ్ళను అరికట్టడానికి అంతర్ రాష్ట్ర ఆపరేషన్లు సైతం నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసులకు యావత్ దేశం సెల్యూట్ చేస్తోందని అన్నారు. తీవ్రవాదం, మావోయిస్టు కార్యకలాపాలు గతంలో రాష్ట్రంలో విస్తృతంగా జరిగేవి.కానీ నేడు పోలీస్ శాఖ చర్యల వల్ల శాంతి నెలకొంది.మావోయిస్టు ఉద్యమంలో ఉన్న అజ్ఞాత నాయకులను జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.ఇటీవల కొందరు మావోయిస్టు కీలక నాయకులు లొంగిపోయిన విషయం మీ అందరికీ తెలుసన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలో కలిసిపోయి దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. పోలీసు శాఖలోని పలు కీలక విభాగాల్లో అర్హత కలిగిన మహిళా ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచింది సమాజంలో శాంతి భద్రతలను సుస్థిరంగా ఉంచేందుకు పాటుపడే క్రమంలో విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.



శేరిలింగంపల్లి విలేజ్ బస్తీ దవాఖానలోని వైద్యురాలితో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ నాయకులు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో బస్తీదవాఖానకు సుస్తీ

మొదటి పేజీ తరువాయి...

సంఘం ప్రసంశించిందని ఇలాంటి బస్తీ దవఖానాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయాలని సిఫారసు చేసినట్లు హరీష్ తెలిపారు. బీ12 , హార్ట్ సంబంధిత పరీక్షలు చేయడంలేదని గతంలో 110 రకాల మందులు రోగులకు పంపిణి చేసేవారమని ప్రస్తుతం 50 రకాల మందులు అందుబాటులో లేవని చెప్పారు. బీపీని పరీక్షించే మిషన్ లో బ్యాటరీ లేవని కనీసం దవాఖానాకు కరెంటు సరఫరా లేకపోవడం విచారకరం అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో 108 సకాలంలో రాకపోవం వలన గుండె పోటుతో వ్యక్తి చనిపోయాడని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో గర్భిణీ స్త్రీలు 80 శాతం డెలివారిలు ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేవని, ప్రస్తుతం 50 శాతం డెలివరీలు మాత్రమే అవుతున్నాయని 30శాతం మంది మహిళలు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్తున్నారని తెలిపారు. అభివృధి పక్కన పెట్టీ ప్రజలకు మందు తాగించి ఊగించాలని మద్యం షాపుల టెండర్లకు సమయం పెంచారని ఎద్దేవా చేశారు. గతంలో వైన్ షాపు టెండర్ వేయడానికి రెండు లక్షలు ఉంటే దాన్ని మూడు లక్షల రూపాయలకు పెంచారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ పదివేల కోట్లు మంజూరు చేశామని ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందించడం లేదని ఆరోపించారు. ఆరోగ్యశ్రీని 10 లక్షల పెంచామని గొప్పలు చెబుతున్న ముఖ్యమంత్రి ప్రయోగదాసుపత్రులకు 14 వందల కోట్లు బకాయి పడటంతో ఆసుపత్రులు పేదలకు వైద్యం చేయట్లేదని విచారణ వ్యక్తం చేశారు. నగరం నలుమూలన టిమ్స్ హాస్పటల్స్ ఉండాలని కేసీఆర్ ఎల్బీనగర్ ఎర్రగడ్డ మల్కాజ్గిరి నిమ్స్ ఆసుపత్రులను ప్రారంభించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత టిమ్స్ హాస్పిటల్ పనులు నత్త నడకన నడుస్తున్నాయన్నారు. బస్తీ దవాఖానలలో 134 టెస్టులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి వైద్యులకు సరైన సమయంలో జీతాలు చెల్లించాలిని హరీష్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సర్కారుకి బుద్ధిరావాలంటే రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిపించాలి బంధువులకు స్నేహితులు చెప్పాలని హరీష్ కోరారు. ఈకార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రవియాదవచ మాజీ కార్పొరేటర్ రంగారావుతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్‌కు రాముడే స్ఫూర్తి

మొదటి పేజీ తరువాయి...

ధర్మాన్ని కాపాడటంతో పాటు ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం. ఈ దీపావళికి మరో ముఖ్యమైన ప్రత్యేకత ఉంది. మావోయిస్టుల నుంచి విముక్తి పొందిన అనేక జిల్లాలతో పాటు మారుమూల ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు నిండాయి. మన దేశ రాజ్యాంగంపై విశ్వాసంతో అనేకమంది హింసా మార్గాన్ని విడిచిపెట్టి.. జన జీవన స్రవంతిలోకి వచ్చిన అనేకమందిని మనం ఇటీవల చూశాం. దేశానికి ఇది ఒక గొప్ప విజయం' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఈ జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా ప్రజలకు పెద్ద మొత్తంలో లబ్ధి చేకూరుతుందన్నారు. ఇక, పౌరులు స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించాలని మోదీ పిలుపునిచ్చారు. అన్ని భాషలను గౌరవించాలన్నారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. మనం తీసుకునే ఆహారంలో నూనె వాడకాన్ని 10 శాతం తగ్గించి.. యోగాను ఆచరిద్దామన్నారు. ఈ ప్రయత్నాలన్నీ.. మనల్ని వికసిత్ భారత్ వైపు నడిపిస్తాయన్నారు.

## దానం నాగేందర్ ఎలా స్టార్ క్యాంపెయినర్?

మొదటి పేజీ తరువాయి...

లేదని మండిపడ్డారు. హైదరాబాద్‌ను రేవంత్ గాలికి వదిలేశారని చెప్పారు. ప్రజల ఆరోగ్యం మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి ఖైరతాబాద్ లోని ఇబ్రహీంనగర్ బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రాని సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో సదుపాయాలను పరిశీలించారు. మందులు, పరికరాల పని తీరు, దవాఖానలో అందుతున్న వైద్య సేవల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ నలువైపులా నాలుగు టిమ్స్ దవాఖానలను ప్రారంభించిందని చెప్పారు. 90 శాతం పనులు బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 10 శాతం పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. బస్తీ దవాఖానలను రేవంత్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా తమకు 4 నెలలుగా జీతాలు రావడం లేదని, జీతాల విషయంలో ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని మహిళా డాక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో సమస్యలపై ఆరా తీశారు. చిన్నారులకు చాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నాడు కేసీఆర్ హయాంలో ప్రజలకు, ముఖ్యంగా పేదలు అందరికీ అందుబాటులో ఉండేలా 450 బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని తెలిపారు. వాటితో పాటు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా పరీక్షలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

# ముగిసిన నామినేషన్ గడువు





### 150కి పైగా నామినేషన్లు

**బరిలో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు**

హైదరాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత వెంకటగిరిలోని విజయదుర్గ పోచమ్మ ఆలయంలో దీపక్ రెడ్డితో కలిసి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా షేక్‌పేట తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నామినేషన్లకు చివరి రోజు కావడంతో అతను నామినేషన్ వేశారు.. మంగళవారం సాయంత్రంతో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నామినేషన్ల గడువు ముగిసింది. ఉప ఎన్నికల్లో పోటీకి చివరిరోజులు పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. 150కిపైగా నామినేషన్లు దాఖలవగా.. అభ్యర్థుల సంఖ్య 100 మార్క్‌ని దాటింది. మూడు గంటల తర్వాత గేటు లోపల ఉన్న వారికి మాత్రమే అధికారులు నామినేషన్లు వేసేందుకు అవకాశం కల్పించారు. ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు భారీగా నామినేషన్స్ వేశారు. ఆర్ఆర్ఆర్ బాధిత రైతులు, ఓయూ నిరుద్యోగ వికాస నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజున బీజేపీ తరఫున లంకల దీపక్‌రెడ్డి సైతం ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్ నామినేషన్లు వేశారు. రేపటి నుంచి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సాయిరాం పరిశీలించనున్నారు. ఇక 24న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నది. నవంబర్ 11న జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుండగా.. 14న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు.

# ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం

**బాధిత కుటుంబానికి డిజిపి పరామర్శ**

**అంకితభావంతో పనిచేసే పోలీసును కోల్పోయాం**

**రియాజ్ ఎన్‌కౌంటర్‌పై విచారణ**

**ఆస్పత్రిలో గాయపడ్డ ఆసిఫ్‌కు పరామర్శ**

నిజామాబాద్, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం) ఇటీవల విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. నిజామాబాద్‌లోని కానిస్టేబుల్ ఇంటికి వచ్చిన డీజీపీ, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి పలువురు ఉన్నతాధికారులు.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే ఒక మంచి కానిస్టేబుల్‌ను కోల్పోయామన్నారు. ఇది పోలీస్ శాఖను తీవ్రకలవరానికి గురి చేసిందన్నారు. రియాజ్ ఎన్‌కౌంటర్ ఘటనపై విచారణ జరుగుతోంది. విచారణ జరుగుతున్నప్పుడు కేసు గురించి మాట్లాడితే దర్యాప్తు అధికారిని ప్రభావితం చేసినట్లు అవుతుంది. ప్రమోద్ కుటుంబానికి రూ.కోటి పరిహారం, సెప్టెంబరు నెల వేతనం ఎంత తీసుకున్నారో ఆ మొత్తాన్ని పదవీ విరమణ తేదీ వరకు ప్రతినెలా ఆయన కుటుంబానికి అందించాలని, 300 గజాల ఇంటి స్థలం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, పోలీసు భద్రత, వెల్ఫేర్ బోర్డుల నుంచి రూ.24 లక్షల పరిహారం, పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ హత్య కేసులో ప్రధాన నిందితుడు రౌడీషీటర్ రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, అతన్ని పట్టుకునే క్రమంలో మరొక యువకుడు ఆసిఫ్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆసిఫ్ ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉండగా, ఆయన సాహసాన్ని ప్రశంసిస్తూ రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం నాంపల్లిలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు.ఆసుపత్రిలో ఆసిఫ్‌ను కలసిన డీజీపీ శివధర్‌రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి ఆరా తీశారు. డాక్టర్లు వివరించిన ప్రకారం ఆసిఫ్‌పై సర్జరీ పూర్తయిందని, ప్రస్తుతం ఆయన చేతి నరాలను సవ్యంగా కలిపి సాధారణ స్థితికి తీసుకురావడానికి చికిత్స కొనసాగుతున్నదని తెలిపారు. ఆసిఫ్ పరిస్థితి స్థిరంగా ఉందని డీజీపీ వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, ఆసిఫ్ చాలా ధైర్యంగా, నిజమైన పోలీసు స్ఫూర్తితో వ్యవహరించాడు.



నిందితుడిని పట్టుకునే ప్రయత్నంలో ఆయన చూపిన సాహసం ప్రశంసనీయం. ఆయన వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది. అంతేకాదు, ఆసిఫ్ ధైర్యాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి గ్యాలంట్రీ మెడల్ కోసం సిఫార్సు చేస్తామని తెలిపారు. నిందితుడు రియాజ్ చేసిన దాడిలో ఆసిఫ్ రెండు చేతులకు లోతైన కత్తిగాట్లు అయ్యాయి. చేతి నరాలు కోసుకు పోవడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. మొదట స్థానికంగా ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఆయనను హుటాహుటిన హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం మల్లారెడ్డి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. డాక్టర్లు ఆసిఫ్‌పై సర్జరీ విజయవంతంగా పూర్తయిందని, కొద్ది వారాల్లో ఆయన కోలుకుంటారని తెలిపారు. గత వారం జరిగిన ఈ ఘటనలో రౌడీషీటర్ రియాజ్‌ను నిజామాబాద్ పోలీసులు అక్టోబర్ 17న అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆ సమయంలో అతను సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్‌పై కత్తితో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయాడు. తీవ్ర గాయాల కారణంగా కానిస్టేబుల్ ప్రమోద్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర పోలీస్ శాఖ, నిందితుడిని పట్టుకునేందుకు పెద్ద ఎత్తున దాడులు చేపట్టింది. చివరికి రియాజ్‌ను పట్టుకునే క్రమంలో ఆసిఫ్ ధైర్యంగా ఎదుర్కొని తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం రియాజ్‌ను పట్టుకొని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో రియాజ్ మరోసారి పోలీసులు పై దాడికి పాల్పడి ఆయుధాలు లాక్కునేందుకు యత్నించాడు. ఆత్మరక్షణార్థం పోలీసులు జరిపిన కాల్పుల్లో రియాజ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన తర్వాత పోలీస్ శాఖలో ఆసిఫ్ సాహసానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఒక సాధారణ వ్యక్తి అయినా పోలీసుల మాదిరిగా ప్రమాదంలో పాల్గొని నిందితుడిని పట్టుకునేందుకు సాహసం చేసినందుకు ఆయనను రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారు. డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నట్లుగా, ఆసిఫ్ సాహసాన్ని గుర్తించి గ్యాలంట్రీ అవార్డుకు సిఫార్సు చేయడం ద్వారా ఆయనకు తగిన గౌరవం అందించనున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టులు లొంగిపోవాలని ఇప్పటికే సీఎం సూచించారు.

# విద్యతోపాటు, పోషకాహార విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్య పరిరక్షణ ముఖ్యం


కేజీబీవీ విద్యార్థినులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్


దిక్సూచిలో విద్యార్థుల హెల్త్ కార్డులను పరిశీలిస్తున్నా జిల్లా కలెక్టర్

### ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా దిక్సూచి
### హెల్త్ కార్డులో ఉన్న అన్ని పరీక్షలు చేయాలి
### పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ కావాలి
### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్
### రఘునాథ్ పల్లి మండలం కేజీవీబీని సందర్శించిన జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిది, అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం): ఉన్నతమైన విద్యతోపాటు పోషకాహార విలువలతో కూడిన ఆహారం, ఆరోగ్య పరిరక్షణ ముఖ్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం రఘునాథ్ పల్లి మండలంలో ని కేజీబీవీ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికం గా సందర్శించారు. ముందుగా స్టాఫ్ రిజిస్టర్ ని కలెక్టర్ పరిశీలించి, మంగళవారం అటెండ్ అయిన టీచర్ల గురించి, సెలవు పెట్టిన వారి గురించి వివరాలను స్పెషల్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిచెన్ లోకి వెళ్లి... వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. తాజా కూరగాయలను మాత్రమే వాడాలని, అన్ని సరుకులు తగు పరిమాణం లో ఉండాలని సూచించారు. మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో లో భాగంగా, రెసిడెన్షియల్ విద్యార్థులకు ఇచ్చిన హెల్త్ కార్డులో నమోదు చేసిన పరీక్షలకు అనుగుణంగా, జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించారు.ఇప్పటి వరకు ఎంతమంది విద్యార్థులకు పరీక్షలు జరిగాయని అడిగి, వాటికి సంబంధించిన రిపోర్ట్ లను కలెక్టర్ పరిశీలించారు.స్థానికంగా ఆసుపత్రి లో మెడికల్ అధికారులు అందుబాటులో ఉంటున్నారా, విద్యార్థులకు కావలసిన టాబ్లెట్లను ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.చివరగా పదవ తరగతి క్లాస్ లోకి వెళ్లి, విద్యార్థుల తో పలు అంశాల మీద కలెక్టర్ మాట్లాడారు.ఇప్పటి వరకు జరిగిన సిలబస్ గురించి, వివిధ టెస్ట్ ల్లో వచ్చిన మార్కు లను, ఏ విద్యార్థి ఏ సబ్జెక్ట్ లో వీక్ గా ఉన్నారు, మొదలగు అంశాల మీద కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మీరు బాగా చదివి, పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటేనే మన జిల్లా కు మంచి పేరు వస్తుందని, ఇందుకు తగ్గట్టు గా మీరు ఒక లక్ష్యం పెట్టుకొని కష్ట పడాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఫణి కిషోర్, కేజీవీబీ స్పెషల్ ఆఫీసర్ హేమ లత పీహెచ్ సి డాక్టర్స్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# "తెలంగాణ రైజింగ్-2047 సలహాలు సూచనలను అందించండి"

### " తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో పాల్గొన్న 3 లక్షల మంది
### ఈనెల 25 తో ముగియనున్న సర్వే .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రభాత ఉదయం):తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని, సిటిజన్ సర్వే లో ఇప్పటి వరకు 3 లక్షల మంది పాల్గొన్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టిందని...రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుందన్నారు. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున %ఇఇఇ.వశ్రీఖఅస్త్రుఖఖ.స్త్రశీజ.ఱఅ ౯/వశ్రీఖఅస్త్రుఖఖతీఱంఱఅస్త్ర% అనే వెబ్సైట్ లో సందర్శించి ప్రతీ ఒక్కరు తమ సలహాలు సూచనలను అందించాల్సింగా కలెక్టర్ తెలియ చేశారు.ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల నుండి దాదాపు మూడు లక్షలకు పైగా పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారన్నారు.జిల్లా కి సంబందించిన,వివిధ శాఖలకు చెందిన గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు, ప్రజలందరూ కూడా ఈ సర్వే లో పాల్గొనాలని కలెక్టర్ కోరారు.


సదరు ఉత్సవాలను ప్రారంభిస్తున్న సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ

# ఘట్కేసర్‌లో ఘనంగా సదరోత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపాలిటీ) అక్టోబర్ 21 (ప్రభాత ఉదయం): ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో ఘట్కేసర్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు రాజబోయిన యాదగిరి ఆధ్వర్యంలో సదర్ సదర్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ లు పాల్గొని సదర్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు రాజబోయిన యాదగిరి యాదవ్ ఏర్పాటు చేసిన సదర్ వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్ పాల్గొని ఉత్సవాలను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్‌ను 1946 లో హైదరాబాద్‌లోని నారాయణగూడ వైఎంసిఎలో దివంగత సాలంద్రి న్యాయమ్ చౌదరి మల్లయ్య యాదవ్ ప్రారంభించారని చెప్పారు. కాలక్రమేణా హైదరాబాద్‌లోని అనేక ఇతర ప్రాంతాలలో చౌదరి సదర్‌లను నిర్వహించినప్పటికీ, నారాయణగూడ వైఎంసిఎ సదర్ (రెడ్డి మహిళా కళాశాల సమీపంలో) దాని చరిత్ర మరియు ప్రజాదరణ కారణంగా అత్యధిక జనాన్ని ఆకర్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణ యాదవ్ , అబ్బసాని సత్యనారాయణ , అబ్బసాని ఆంజనేయులు , లంబ రాములు యాదవ్ , మామిండ్ల చిత్తరి యాదవ్ , డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శి గాజుల వీరేందర్ యాదవ్ , కృష్ణ యాదవ్ , అబ్బాసాని పొన్నయ యాదవ్ , నుచ్చు మల్లేష్ యాదవ్ , లంబా సత్యనారాయణ యాదవ్ , లంబా శ్రీనివాస్ యాదవ్ , మామిండ్ల యాదగిరి యాదవ్ , మేకల జగన్ యాదవ్ , బత్తుల నరేష్ యాదవ్ , మనుక శివకుమార్ యాదవ్ ,దాసరి గణేష్ యాదవ్ , కన్నె శంకర్ యాదవ్ ,వేల్పుల శివకుమార్ యాదవ్ , బోయిన శ్రీనివాస్ యాదవ్ , లంబా హరినాథ్ యాదవ్ , అందేలా అభిలాష్ యాదవ్ ,అంకం సురేష్ యాదవ్ , అంకం రాజు యాదవ్ , అంకం శ్రీనివాస్ , వేల్పుల కరుణాకర్ యాదవ్ , గోదా లక్ష్మణ్ యాదవ్ , గోదా శివ యాదవ , గాజుల కృష్ణ యాదవ్ , లింగయ్య యాదవ్ , వేల్పుల నర్సింగ్ రావు యాదవ్ , మనుక కిరణ్ యాదవ్ , యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# పాగుంట వెంకన్నస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన గద్వాల ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామం వెలసిన పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల (జాతర) సందర్భంగా మంగళవారం స్వామి వారికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు లు సాంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను సమర్పించారు. మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛారణలతో పట్టు వస్త్రాలను తలపై ఉంచుకుని ఆలయ ప్రవేశం చేసిన గద్వాల ఎమ్మెల్యే, మార్కెట్ యార్డు చైర్మన్ లు ప్రత్యేక పూజలు, స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయంలో ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలను ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుండి జాతరకు విచ్చేయు భక్తులకు, ప్రజలకు అన్ని వసతులను కల్పించాలని, ఎలాంటి అవాంఛిత సంఘటన జరగకుండా జాతర ఉత్సవాలువిజయవంతమయ్యేలా ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి , ఈవో పురేందర్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పార్టీ నాయకులు ఉరుకుంద, యుగంధర్ గౌడ్,వెంకటన్న గౌడ్, శేఖర్ రెడ్డి, నవీన్ రెడ్డి, వెంకటాపురం గోపి, శ్రీధర్ , చంద్రశేఖర్ , రాజేష్, గోపాల్ రెడ్డి, అమరేష్, తిక్కన, సిహెచ్ గోపి, తిమ్మప్ప, సత్యనారాయణ, భగవంతు జంగిలప్ప,శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి,నర్సింహులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సోమేశ్వర కళ్యాణ మండపాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# సోమేశ్వర కళ్యాణ మండపం త్వరగా ప్రారంభానికి సిద్ధం చేయండి

### పెండింగ్ లేకుండా చూడండి.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రభాత ఉదయం): జిల్లా లోని పాలకుర్తి మండల ప్రజల వినియోగాలకు అనుగుణంగా సోమేశ్వర కళ్యాణ మండపం పనులు ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళవారం పాలకుర్తి మండలం లోని తహసీల్దార్ కార్యాలయాన్ని, సోమేశ్వర కళ్యాణమండపాన్ని ( ఫంక్షన్ హాల్ ) కలెక్టర్ సందర్శించి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి, పలు రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. రెవిన్యూ పరంగా ఎలాంటి పెండింగ్ ఉండద్దని సూచించారు. అనంతరం మండల సమైక్యకు సంబంధించిన సోమేశ్వర కళ్యాణమంటపానికి వెళ్లి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను చూసారు.నవంబర్ మొదటి వారంలో కళ్యాణమండపం ( ఫంక్షన్ హాల్) ప్రారంభం చేసుకునే విధంగా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావాలన్నారు. ఫంక్షన్ హాల్ ఏర్పాటు కి కావలిసిన చైర్స్, డెకరేషన్ ఐటమ్స్, సివిల్ వర్క్స్, ఫాల్ సీలింగ్ వర్క్స్, పెయింటింగ్, నేమ్ బోర్డు తదితర పనులు త్వరగా పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, డిఆర్డీఓ, డిపిఓ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర షూటింగ్ బాల్ టీంకు కెప్టెన్‌గా నందిన్నె విద్యార్థిని ఎంపిక



గద్వాల జిల్లా ప్రతినిధి (కేటీదొడ్డి), అక్టోబర్ 21(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ టీంకు కెప్టెన్ గా జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మహేశ్వరి ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్, పీఈటీ అమ్రేష్ లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామం నుండి ఈ స్థాయికి రావడంతో ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాదించాలని మండల ప్రజలు అభినందరలు తెలిపారు.

# మద్యం దుకాణాలకు అక్టోబర్ 23 వరకు దరఖాస్తులకు గడువు పొడిగింపు

### ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి అనిత



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రభాత ఉదయం). జిల్లా లోని 50 మద్యం దుకాణాలకు దరఖాస్తులకు ప్రభుత్వం అక్టోబర్ 23 సాయంత్రం 5 గంటల వరకు గడువు పొడిగించినట్లు ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి అనిత మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.అక్టోబర్ 27 న ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రోడ్డు లోని నందన గార్డెన్ లో లక్కీ డ్రా తీయబడుతుందన్నారు.01 ఎస్. టి. సామాజిక వర్గానికి కేటాయించగా, ఎస్సీ సామాజిక వర్గానికి 05, గౌడ సామాజిక వర్గానికి 13 కేటాయించగా, 31 జనరల్ కేటగిరి క్రింద ఉన్నాయన్నారు. ఆసక్తిగల దరఖాస్తుదారులు ఎలాంటి ఒత్తిడి లేకుండా నిర్భయంగా దరఖాస్తు చేసుకోవచ్చని ఏదైనా మద్యం దుకాణానికి తక్కువ దరఖాస్తులు వచ్చినచో ఆర్. సి. నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఎలాంటి సందేహాలు ఉన్నా డి.పి.ఈ.ఓ. జనగాం ను సంప్రదించాలని, సందేహాలను నివృత్తి చేసుకోగలరని తెలియజేశారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

### సంస్మరణ దినోత్సవంలో కలెక్టర్
### విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు


పోలీస్ దినోత్సవం సందర్భంగా నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్, పోలీస్ అధికారులు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 21(ప్రభాత ఉదయం): శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్లో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా... విధులను నిర్వహిస్తూ అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. విరామం లేకుండా అనునిత్యం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణే కాకుండా జిల్లా లో జరిగే వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో అలాగే, అకాల వర్షం వచ్చినప్పుడు... తదితర సందర్భలల్లోప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ అధికారులు భాగస్వామ్యం అవుతున్నారన్నారు.ప్రతి రోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టీ ధైర్యంగా ముందుకు వెళ్లే పోలీస్ అధికారులు స్ఫూర్తిదయాకమన్నారు.పోలీస్ అమరుల త్యాగాలను వృధా కానివ్వకుండా, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం గా విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా లో శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థులను పట్టుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమం లో వెస్ట్ జోన్ డీసీపీ రాజామహేంద్ర నాయక్, జనగామ ఏఎస్పి పండరి చేతన్, ఘన్ పూర్, వర్ధన్నపేట ఏసీపీలు, రఘునాథ్ పల్లి, నర్మెట్ట, వర్ధన్నపేట, పాలకుర్తి, జనగాం సిఐలు, స్టేషన్ఘన్పూర్ ఎస్ఎచ్ఓ, తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డినగర్ శ్రీ పోచమ్మ దేవాలయంలో అన్నదానం

బుద్వేల్, అక్టోబరు 21 (ప్రభాత ఉదయం): బాబుల్ రెడ్డినగర్ శ్రీ పోచమ్మ దేవాలయంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ పాల్గొన్నారు. పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలుగా అమవాస్య రోజున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ వెంకటేశ్ మాట్లాడుతూ, పోచమ్మ అమ్మవారి కృప తో బాబుల్ రెడ్డినగర్ బస్తీ ప్రజలందరు సుఖ సం తోషాలతో ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సెంట్రింగ్ శం కర్, మల్లేశ్, మల్లు, అవుల క్రిష్ణ, బండారి అంజి, మొగిలి శ్రీశైలం, గుండప్ప, రాజ్కుమార్, మహేశ్, గడ్డమిది కిష్టప్ప, పోతరాజు మల్లేశ్, బాగ్యమ్మ, సత్యకుమారి, మహేశ్వరి, రఘు కురుమన్న, ఫ్రూట్ సాయి, ఉప్పరి వాసుదేవ్, ఉప్పరి రాజు, సెంట్రింగ్ సాయి తదితరులు పాల్గొన్నారు.


అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్


అమ్మవారిని దర్శించుకున్న ఎస్ వెంకటేశ్


విధి నిర్వాహణలో పైలట్ ముస్కాన్ బేగం

# పైలట్ ముస్కాన్ బేగంకు అభినందనలు

బుద్వేల్, అక్టోబరు 21 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ జలాల్ బాబా నగర్ ప్రాంతానికి చెందిన షేక్ ఇస్మాయిల్ కుమార్తె ముస్కాన్ బేగం దక్షిణ ఆఫ్రికా లో పైలట్ శిక్షణ పూర్తి చేసుకుని ఉద్యోగం లో చేరాక ఆమె మంగళవారం తమ స్వగృహానికి చేరుకున్నారు. పైలట్ గా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్ బానగర్ కు చెందిన ముస్కాన్ బేగం ఎంపిక కావడంతో అమెను అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు కలసి అభినందించారు. ముస్కాన్ బేగం కిషన్ బాగ్ లోని విద్యాభారతి హై స్కూల్ లో 8వ తరగతి వరకు చదువుకోగా, సిక్ చావునీ లోని గురునానక్ హై స్కూల్ లో 10వ తరగతి చదువుకుంది. శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ చేసిన ముస్కాన్ బేగం డిగ్రీ అనంతరం దక్షిణ ఆఫ్రికా లో పైలట్ శిక్షణ పొందారు.


ముస్కాన్ బేగం ను అభినందిస్తున్న అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వరరావు తదితరులు

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా దీపావళి వేడుకలు


దీపావళి వేడుకలలో సీనియర్ జర్నలిస్ట్ ఎం బాలసుబ్రమణ్యం కుటుంబ సభ్యులు


అత్తాపూర్ వాసుదేవరెడ్డి నగర్ కాలనీ లో కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాలుస్తున్న మమత మహేష్


రాజేంద్రనగర్ లో బాణసంచ కలుస్తున్న పీర్లగుడెం జంగయ్య కుటుంబ సభ్యులు


మార్కండేయ నగర్ లో బాణాసంచ కలుస్తున్న సీనియర్ రిపోర్టర్ వర్మాల చందు, రాధిక లు


తన ఇంట్లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు వద్ద మనుమరాలు తో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పి హరి చరణ్ గౌడ్ కుటుంబ సభ్యులు

రాజేంద్రనగర్, అక్టోబరు 21 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో సోమవారం దీపావళి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. చిన్నలు, పెద్దలు సంతోషంగా బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. స్నేహితులకు ఇరుగు పొరుగు వారికి మిఠాయిలు పంచి దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్, కార్పోరేటర్లు తోకల శ్రీనివాస్ రెడ్డి, పి.అర్చన జయప్రకాశ్, మొండ్ర సంగీత గౌరీశంకర్ లు కుటుంబ సభ్యులతో కలసి దీపావళి వేడుకలను నిర్వహించారు.


సెంట్రింగ్ కార్యాలయ భవన నిర్మాణం కోసం విరాళాలు అందచేస్తున్న రమేష్, గద్దె యాదగిరి లు

## సెంట్రింగ్ కార్యాలయ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసిన అసోసియేషన్ సభ్యులు

రాజేంద్రనగర్, అక్టోబరు 21 (ప్రభాత ఉదయం):కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో నూతనంగా నిర్మించనున్న సెంట్రింగ్ కార్యాలయం నూతన భవనానికి అసోసియేషన్ సభ్యులైన ఎం.రమేశ్, గద్దె యాదగిరి లు రూ.50వేల చొప్పున ఆర్థిక సహాయం చేశారు. ఈ మొత్తాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు అడికె మల్లేశ్ కు అందజేశారు. ఈ సందర్భంగా అడికె మల్లేశ్ మాట్లాడుతూ, కాటేదాన్ సెంట్రింగ్ అసోసియేషన్ లో 100 మంది సభ్యులున్నారని, వారందరు కార్యాలయ భవన నిర్మాణానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు ఎస్ శంకరయ్య, సంయుక్త కార్యదర్శి ఎం.దేవప్ప, కోశాధికారి ఎస్ బాల్రాజ్, కార్యనిర్వాహక కార్యదర్శి పి.అశోక్, బి.దన్ రాజ్, ఎ. శంకర్, ఎం.దర్శన్, సింహాద్రి, టి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో హోటల్ కార్మికుడు దుర్మరణం



బుద్వేల్, అక్టోబరు 21 (ప్రభాత ఉదయం) రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ సంఘటన సోమవారం రాజేంద్రనగర్ నుంచి హిమాయత్ సాగర్ కు వెళ్లే దారిలో హనుమాన్ నగర్ వద్ద జరిగింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... దినకర్ (44) అనే వ్యక్తి హనుమాన్ నగర్ లోని ఓ హోటల్ లో పనిచేస్తాడు. సోమవారం రాత్రి పని ముగించుకుని ఇంటికి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా హిమాయత్ సాగర్ వైపు నుంచి రాజేంద్రనగర్ వైపు వస్తున్న టీజీ10టీ 2280 నెంబరు కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దినకర్ ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భార్య పుట్టింటికి వెళ్లి తిరిగి రావడం లేదని మనస్థాపం చెందిన భర్త ఆత్మహత్య



బుద్వేల్, అక్టోబరు 21 (ప్రభాత ఉదయం): పుట్టింటికి వెళ్లిన బార్య తిరిగి రావడం లేదని ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నాడు. మంగళవారం సాయంత్రం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినసంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను సీఐ నాగేశ్వర్ రావు తెలిపారు. హుడా కాలనీలో నివాసముండే సంజయ్ కుమార్( 23 ) డ్రై క్లీనింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.సంవత్సరం క్రితం ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన ఆయేషా ను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వివాహమైన కొన్ని నెలలు బాగానే ఉన్నారు. తర్వాత భార్యాభర్తల మధ్య గొడవ జరగగా భార్య తన పుట్టింటికి వెళ్లిపోయింది. సంజయ్ కుమార్ తన భార్యను తీసుకొచ్చేందుకు ప్రయత్నించగా భర్త దగ్గరికి వచ్చేందుకు నిరాకరించింది. తన భార్యసంసారానికి రావడంలేదని మనస్థాపం చెందినసంజయ్ ఇంట్లోని ఫ్యానుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శవాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సెల్ ఫోన్ దొంగల వివరాలను వెల్లడిస్తున్న మియాపూర్ ఏసీపీ

## ఆటోలో ప్రయాణించే వారి సెల్ ఫోన్లను దొంగిలిస్తున్న ఆరుగురు నిందితులు అరెస్టు

### నిందితులనుండి రెండున్న లక్షల రూపాయల నగదు సెల్ ఫోన్లు స్వాధీనం

శేరిలింగంపల్లి: అక్టోబర్ 21, (ప్రభాత ఉదయం )ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను లక్ష్యం చేసుకొని మొబైల్ ఫోన్లు దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురిని మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వీరి దగ్గర నుంచి 20 మొబైల్స్ ఒక ఆటో యాక్టివా టు వీలర్ తోపాటు రెండున్నర లక్షల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను లక్ష్యంగా చేసుకొని మొబైల్ ఫోన్లు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు.ఆరుగురిని మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. 2011 నుంచి నిందితులు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. నగరంలో ఆటోలో తిరుగుతూ ప్యాసింజర్ ఎక్కించుకొని మొబైల్ ఫోన్లు డబ్బులు దొంగతనం చేసి ప్యాసింజర్ కిందకు నెట్టేసి వెళ్లిపోతారని చెప్పారు. ఇప్పటివరకు 720 ఫోన్ దొంగతనాలు చేసినట్లు పోలీసుల విచారణలో నిందితులు ఒప్పుకున్నట్లు వివరించారు. పాత బస్తీకి చెందిన నిందితులుగా గుర్తించినట్లు ఏసీపీ తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ1 మొహమ్మద్ అజీజ్ 28 కేసులు ఏ2 మీర్జా ఫకీర్ పై 13 కేసులు ఏ3 సాజిద్ పై 14 కేసులు ఏ4 మహమ్మద్ అమీర్ పై 02, సైయ్యద్ ఉమర్ పై ఒక కేసు ఉన్నట్టు ఏసీపీ తెలిపారు. నగరంలో చాలా పోలీస్ స్టేషన్స్ లో అనేక కేసులో ఉన్నట్టు విచారణలో తెలిసిందని తెలిపారు. వీరు దొంగతనం చేసిన మొబైల్ ఫోన్స్ అబిడ్స్ లోని జగదీష్ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు ఏసిపి తెలిపారు. నిందితుల నుండి రెండున్నర లక్షల రూపాయలు నగదు తోపాటు ఇరవై సెల్ ఫోన్లు ఒక ఆటో ఒక మోటరు సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తగలిపారు. నిందితులను అరెస్టు చేసిన క్రైమ్ సిబ్బందిని అభినందించారు. నిందితులను అరెస్టు తెలిపారు.




## నేడు స్నేహ అప్పారెడ్డి గూడెం జన్మదిన వేడుకలు

బుద్వేల్, అక్టోబరు 21 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ వాస్తవ్యులు, సీనియర్ పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య కుమార్తె స్నేహ అప్పారెడ్డి గూడెం జన్మదిన వేడుకలు బుధవారం బుద్వేల్ లోని వారి నివాసం లో, ఆస్ట్రేలియా మెల్బోర్న్ లోని ఇవాన్ హో లో ఘనంగా నిర్వహించనున్నారు. స్నేహ ఆస్ట్రేలియా మెల్బోర్న్ లోని డీకెన్ యూనివర్సిటీ లో మాస్టర్స్ చేస్తున్నారు. స్నేహ కు అమ్మమ్మ బి లక్ష్మీ, తల్లి తండ్రులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, మాధవి, సోదరులు శశాంక్ అప్పారెడ్డి గూడెం, బాబాయ్ లు, పిన్ని లు అప్పారెడ్డి గూడెం మహేందర్, కళాశ్రీ, అప్పారెడ్డి గూడెం రాజు (రవి), ఝాన్సీ లు, సోదరులు మనస్విన్, మన్ దీప్, మాళవిక, శ్రేష్ట బ్లెస్సి, అత్త, మామ లు పి విజయలక్ష్మి, పి సుదర్శన్, తరుణ్, సుధారాణి, లతో పాటు పోస్టర్లు రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి, సిస్టర్ బి షాలిని డేవిడ్ రాజు, షారోన్ జ్యోతి, రెవరెండ్ కె సుందర్ పాల్, రెవరెండ్ కె నతానియేల్, బందువులు బి పద్మారావు, శకుంతల, ఎన్ చెన్నయ్య, చంద్రకళ, బి రాజ్ గోపాల్, మహేశ్వరి, బి సంజయ్ కుమార్, మౌనిక లో జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.


హరీష్ సమావేశం నుండి వెళ్లి పోతున్న గచ్చిబౌలి కార్పొరేటర్ సాయి బాబా

## శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ బయట పడ్డ విబేధాలు

**బలమైన క్యాడర్ ఉన్న నడిపించే నాయకులు లేక డీలాపడుతున్న పార్టీ.**

**అధిష్టానం స్పందించక పోతే పార్టీకి నష్టం.**

**ఇన్చార్జి నియామకంలో జాప్యం చేస్తున్న అధిష్టానం.**

**బలమైన కేడర్ ఉండి కూడా నిలపడుతున్న కార్యకర్తలు**

శేరిలింగంపల్లి: అక్టోబర్ 21, (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీలో విభేదాలు తరస్థాయికి చేరాయి. మాజీ మంత్రి హరీష్ రావు శేరిలింగంపల్లి పర్యటనలో బీఆర్ఎస్ పార్టీలో విబేధాలు బయటపడ్డాయి. అసలే పార్టీ నడిపించే నాయకుడు లేక క్యాడర్ రోజు రోజుకి డీలాపడుతుంటే ఉన్న నాయకులను ఎలా కాపాడుకోవాలో తెలియక అధినాయకత్వం తికమక పడుతుంది. ఏడాదిన్నరగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఇన్చార్జి లేక క్యాడర్ నడిపించే నాయకడు లేక డీలాపడుతుంది. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొందిన కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడంతో పార్టీని నడిపించే నాయకులు కరువైనారు. అప్పటి ఇన్చార్జి లేక క్యాడర్ అయోమయంలో పడిపోయింది. కూకట్ పల్లి ఎమ్మెల్యే తాత్కాలిక ఇంచార్జిగా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో శేరిలింగంపల్లి పై శ్రద్ధ చూపడం లేదని విమర్శలు ఉన్నాయి. బడా నాయకులు పార్టీని వీడిన గచ్చిబౌలి కార్పొరేటర్ సాయిబాబా కార్యకర్తలు ముందుండి నడిపిస్తున్నాడు. పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన కార్యకర్తల సమీకరణతో పాటు వారికి కావల్సిన ఆర్థికం సహాయం చేస్తు క్యాడర్ ని కాపాడుకుంటూ వస్తున్నాడు. హరీష్ రావు కార్యక్రమంలో సీనియర్ నాయకులకు ప్రాధాన్యత లేకుండా పోవడం. ఇతర నియోజకవర్గాల నాయకుల హడావిడితో పలువురు సీనియర్ నాయకులు కార్యక్రమం మధ్యలోనే వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పార్టీని అంటిపెట్టుకొని పార్టీ పటిష్టత ధ్యేయంగా పనిచేస్తున్న స్థానిక నాయకులను కాదని ఇతర నాయకులకు అగ్రతాంబూలం వెయ్యడం విమర్శలకు వేదిక అయింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్, తెలంగాణ ఉద్యమకారుడు కొమిరిశెట్టి సాయిబాబా హరీష్ రావు కార్యక్రమం మధ్యలోనే అలిగి వెళ్లిపోవడం పలువురు సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని లింగంపల్లి విలేజ్ లోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ పర్యటనలో సీనియర్ నాయకులకు ప్రాధాన్యత లేకుండా పోవడం వివాదాస్పదంగా మారింది. ఈ కార్యక్రమానికి పలువురు సీనియర్ నాయకులు డుమ్మాకోట్టారు. ఈ కార్యక్రమాన్ని గౌలిదొడ్డి బస్తీ దవాఖానలో ఏర్పాటు చేస్తే బాగుంటుంద మాజీ కార్పొరేటర్ సాయిబాబా చెప్పినట్లు తెలిసింది. అయితే కొందరు కావాలని శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసినట్టు ప్రచారం జరుగుతుంది. హరీష్ రావుతో కలసి హెల్త్ సెంటర్ లోకి వెళ్ళేందుకు సాయిబాబా ప్రయత్నించగా గన్ మెన్ అడ్డు తగలడం హరీష్ కూడా గన్ మెన్ లను వారించక పోవడంతో సాయిబాబా మధ్యలోనే అలిగి వెళ్లిపోయారు. ముఖ్యంగా కార్యక్రమం వద్దకు వచ్చిన సాయిబాబాను నిర్లక్ష్యం చేయడంతో అనుచరులు, పార్టీ నాయకులు విస్తుపోయారు. తమకు ప్రాధాన్యత లేనిచోట ఉండడం ఎందుకని అనుచరులు సాయిబాబా మీద ఒత్తిడి తీసుకురావడంతో ప్రోగ్రాం మధ్యలోనే సాయిబాబా వెనుదిరిగి వెళ్ళిపోయారు. ఏడాది న్నర నుండి పార్టీని క్యాడర్ని కాపాడుకుంటూ వస్తుంటే తనని అవమానించడం బాధేస్తుందని సాయిబాబా వాపోయినట్టు తెలిసింది. బస్తీ దవాఖాన పరిశీలన అనంతరం హరీష్ రావు సాయిబాబాకు ఫోన్ చేసిన స్పందించనట్టు తెలిసింది. నియోజకవర్గం లో బలంగా ఉన్న పార్టీని కాపాడుకోవాలంటే ఉన్న సీనియర్ నాయకులలో ఒకరికి నాయకత్వం బాధ్యతలు అప్పగించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608